క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఎండీ మహమూద్, సోలిపురం శంభురెడ్డి, పోతపాక సహదేవ, ఎస్‌కె. గౌస్, బొజ్జ నాగరాజు, పెరిక నరసింహ, కొమ్మనబోయిన మల్లయ్య, డి.యాదయ్య, గాదపాక వీరయ్య, జీడిమడ్ల యాదయ్య, కొండా రాములు, సీహెచ్ మహేష్, ఆర్.కిరణ్‌కుమార్, వజ్జ నరసింహ, పోతెపాక యాదయ్య, బోడ సోములు పాల్గొన్నారు.

తిరుపతయ్యకు సన్మానం



తిరుపతయ్యను సన్మానిస్తున్న క్రీడాకారులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జెడ్పీ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన తిరుపతయ్య ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ ఈఎన్సీ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా తిరుపతయ్యను స్థానిక ఇండోర్ స్టేడియం క్రీడాకారులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇండోర్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి పంతులు శ్రీనివాస్, మల్లు నాగార్జునరెడ్డి, గార్లపాటి కృపాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, ఎదుల్లా శ్రీధర్‌రెడ్డి, గండూరి శ్రీనివాస్, బండారు రమేష్, జంగయ్య, నరేందర్, పంతులు మురళి, రవికుమార్, మదార్, పార్థు, సత్తయ్య, రాజు, సంపత్, జానయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

మునుగోడు: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఓబీసీ జాక్ చైర్మన్ డాక్టర్ అవ్వారి వేణు డిమాండ్ చేశారు. బుధవారం మునుగోడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కామారెడ్డిలో నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుంటే ఓబీసీల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు. ఆయన వెంట కన్వీనర్ ఏసీఎన్ చారి, కోట్ల వాసుదేవ, ముత్యాలు యాదవ్, శివ, మల్లేష్, వినయ్ ఉన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరేష్‌రెడ్డి

చిట్యాల: మండలంలోని ఏపూరు గ్రామ యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా గుమ్మి నరేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వలిగొండ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మన్నె సురేష్, కోశాధికారిగా మందుల శివకుమార్, సలహాదారుడిగా సుర్గి కృష్ణ ఎన్నికయ్యారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుర్గి లింగస్వామి, బండ శేఖర్, బండ మహేష్, తాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో చేరాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మర్రిగూడ : వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు గురుకులాల్లో చేరి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గురుకుల సిబ్బందితో కలిసి గురుకుల పాఠశాల కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. గురుకుల పాఠశాల సిబ్బంది మహేశ్వరం మారయ్య, మాజీ సర్పంచ్ మెండు నరసింహారెడ్డి, విశ్రాంత టీచర్ మల్లేశం, ఎలిమినేటి సత్తిరెడ్డి, కొలుకుపల్లి యాదయ్య, ఎండీ.షర్ఫొద్దిన్, ఈద రాములు, గ్యార అంజయ్య, నాగు, వట్టికోటి శేఖర్ పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

చిట్యాల: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ విభాగం) శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురువారం నుంచి చేపట్టబోయే రైతు భరోసా పథకం సర్వేపై తహసీల్దార్ కృష్ణ నాయక్‌తో చర్చించారు. భూముల సర్వే పకడ్బందిగా చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందించే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ రజనీకాంత్ పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

చిట్యాల: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తామని నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, చిట్యాల మండల ప్రత్యేకాధికారి, శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో ఏడాదికి రూ.లక్షా యాభై వేలు, పట్టణాల్లో రూ.రెండు లక్షల ఆదాయం కలిగి ఉన్న వారితోపాటు మూడెకరాల లోపు తరిపొలం, ఏడెకరాలలోపు మెట్ట పొలాలు ఉన్న వారికి నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి(భూమిలేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.పన్నెండు వేలు అందించే పథకం) కుటుంబంలో ఒకరు జాబ్ కార్డు కలిగి ఉండి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఇరవై రోజుల పనిదినాలు చేసిన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, తహసీల్దార్ కృష్ణనాయక్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చిట్యాల : సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి



కేతేపల్లి : మాట్లాడుతున్న సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరీష్

నేటి నుంచి క్షేత్రస్థాయి పరిశీలన

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకాన్ని అమల చేయడంతోపాటు, కొత్త రేషన్ కార్డుదారుల ఎంపిక, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్ర స్థాయిలో గురువారం నుంచి 20వ తేదీ వరకు పరిశీలించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. నకిరేకల్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల స్థాయి ప్రత్యేక అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు 566, మున్సిపాలిటీకి 381 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జుమురుద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, ఏఓ జానిమియా, ఏపీఓ రమణయ్య పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేయాలి

తిప్పర్తి : ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలపై ఈ నెల 16 నుంచి 20 వరకు జరగనున్న సర్వేను పకడ్బందీగా చేయాలని మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ అధికారుల, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రెవెన్యూ గ్రామాల వారీగా గురువారం నుంచి సర్వే చేయాలన్నారు. రైతు భరోసా అర్హులకు అందేలా చూడాలన్నారు. సేద్యానికి పనికి రాని భూములను గుర్తించాలని, సేద్యానికి పనికి వచ్చే భూములను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలన్నారు. నాలా, ఇతర వెంచర్‌లను రైతు భరోసా కింద చేయరాదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఓ సన్నిరాజు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేతేపల్లి మండల కేంద్రంలో..

కేతేపల్లి: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా చేయాలని సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్, మండల ప్రత్యేక అధికారి హరీష్ అన్నారు. ఈ నెల 26న ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాల అమలుకు నిర్వహించనున్న సర్వేపై బుధవారం కేతేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు ఈ నెల 16 నుంచి 20వరకు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. అనంతరం ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు గ్రామసభల్లో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించి ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తుది జాబితా రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దారు ఎస్.మధుసూదన్ రెడ్డి, ఎంపీఓ నాగమణి, ఏఓ బి.పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై కార్యదర్శులకు అవగాహన

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందించేందుకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ బుధవారం పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ జి.చినమునయ్య, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

16 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన

శాలిగౌరారం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల్లో గురువారం నుంచి ఈ నెల 20వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరుపనున్నట్లు మండల ప్రత్యేక అధికారి మాన్యానాయక్ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తహసీల్దార్ యాదగిరి, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, ఎంపీఓ పద్మ, మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతి, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

కనగల్: రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు , రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ అమలులో భాగంగా ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహించే సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, సర్వే టీం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ బి పద్మ, ఎంపీడీఓ టీ జయరాం, ఎంపీఓ కేసుమలత, ఏఓ బెజవాడ అమరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తి : మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ఛాయాదేవి



శాలిగౌరారం: ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి



నకిరేకల్ : మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్



మర్రిగూడ : సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్



కనగల్: ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

అలరించిన ముగ్గుల పోటీలు

రామగిరి(నల్లగొండ): సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలో ఇళ్ల ఎదుట వేసిన ఉత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు. పాతబస్తీకి చెందిన ఐశ్వర్య గోదా దేవి బహుమతి గెలుచుకుంది. విజేతలకు వెన్నెల శారీస్ ఆధ్వర్యంలో చీరలను బహూకరించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షురాలు చొక్కారపు మాధవి, ప్రీతి నాగలక్ష్మి, ముత్తమ్మ, నరహరి, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

కేతేపల్లి: సంక్రాంతి పండగ సందర్భంగా కేతేపల్లి మండలకేంద్రంలో బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ డైరెక్టర్ ఎ.పరుషయ్యగౌడ్, కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు అక్కెనపల్లి నాగయ్య, సంకోజు జేజయ్య, రాచకొండ రమేష్, ఎ.హరిచరణ్‌రెడ్డి, ఎ.వీరాచారి, అక్కెనపల్లి రవి, సీహెచ్.లూర్దు మారయ్య, సతీష్ పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ): విజేతకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

మర్రిగూడ : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా ఫైనాన్స్ కమిటీ మాజీ మెంబర్ పాశం సురేందర్‌రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పందుల పాండుగౌడ్, బూడిద సురేష్, నరేష్, జావెద్, మహేందర్, గిరి, సైదులు, నరసింహ, జంగయ్య, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి: విజేతలను అభినందిస్తున్న కమిటీ ప్రతినిధులు



మర్రిగూడ : విజేతకు బహుమతి అందజేస్తున్న సురేందర్‌రెడ్డి

వైభవంగా గోదారంగనాయక స్వామి కల్యాణం



కోలాటం ఆడుతున్న మహిళలు

చండూరు : పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ గోదారంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా జరిపించారు. మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కందాల శ్రీనివాసాచార్యులు, కటకం మోహన్ ధనలక్ష్మి, కోమటి వీరేశం, అచ్చాలు, వీరమల్ల స్నేహ, బుచ్చాల స్వాతి, గార్లపాటి సుజిత, కుంభం శ్రీదేవి, కాంచనపల్లి రాజేశ్వరి, కందాల పద్మ, బూరుగు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నివాళి

మునుగోడు: సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ బుధవారం అనారోగ్యంతో మృతిచెందింది. సత్యం స్వగ్రామమైన మండలంలోని ఎల్లగూడెంలో బుధవారం పార్వతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పార్వతమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శాలిగౌరారం: గురుజాల గ్రామంలో బుధవారం కమ్యూనిస్టు నాయకుడు పనికెర లింగయ్య ద్వితీయ వర్ధంతి నిర్వహించారు. లింగయ్య విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న, సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, నలుగురి రమేష్, ఇంద్రకంటి లక్ష్మక్క, సోమగాని వెంకన్న, సర్దు నర్సయ్య, డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య, చెరువల్లి లక్ష్మయ్య, కోక యాదయ్య, పనికెర కృష్ణ, విజయనిర్మల, రాజు తదితరులు పాల్గొన్నారు.

కనగల్: బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మాజీ సర్పంచ్ కారింగు జానయ్య తల్లి కారింగు సుశీల(63) అనారోగ్యంతో చనిపోయింది. బుధవారం ఆమె మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు, సీపీఎం నాయకుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్, వంగాల సహదేవరెడ్డి నివాళులర్పించారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామగిరి(నల్లగొండ): గోమాతకు అరటిపండు తినిపిస్తున్న బండారు ప్రసాద్

రామగిరి(నల్లగొండ): సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ పండుగ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు బండారు ప్రసాద్ నివాసంలో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అనూష, రామాంజనేయులు, రమణమ్మ, ఎడుపాటి పద్మ, రాధిక, బండారు కళ, బండారు వర్ష, బోనాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : సంక్రాంతి పండుగను నకిరేకల్ పట్టణ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వివిధ రకాల రంగులతో ముగ్గులు వేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. హరిదాసులు పండుగకు ఆకర్షణగా నిలిచారు. పట్టణంలోని శ్రీ ఐశ్వర్యసాయి, శ్రీవేంకటేశ్వర స్వామి, శివాలయం, కనకదుర్గ, గీతా మందిరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం రాత్రి స్థానిక అయ్యప్పస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి తిరుభరణాలతో స్వాములు నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. చిన్నారులు గాలి పటాలు ఎగురవేస్తూ సందడి చేశారు.

కేతేపల్లి: మండలవ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల వాకిట రథం ముగ్గులు వేసి వాటికి అందంగా రంగులు అద్దారు. గ్రామాల్లో రైతులు గోవులను పసుపు, కుంకుమలతో అలంకరించి పూజలు చేశారు. హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి. పలు గ్రామాల్లో ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు.



తిప్పర్తి : గంగిరెద్దుకు మొక్కుతున్న యువతులు

తిప్పర్తి : సంక్రాంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ఎదుట రంగవల్లులు వేశారు. గాలిపటాలను ఎగురవేశారు.

కట్టంగూర్ : మండలవ్యాప్తంగా సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, యువతులు తమ ఇళ్ల ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలను ఉంచారు. పిల్లలు, యువతీ యువకులు పతంగులు ఎగురవేసి సందడి చేశారు.

శాలిగౌరారం: మండలంలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి. చిన్నారుల పతంగి ఎగురవేతలు, యువత క్రీడాపోటీలతో గ్రామాలు సందడిగా మారాయి.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న అల్వాల్‌రెడ్డి

మర్రిగూడ : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆవుల యాదయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సైదులు, నగేష్, శ్రీకాంత్, గణేష్, హరికృష్ణ, జగన్, శ్రీశైలం, కొండలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నల్లగొండ: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని తెలంగాణ మున్సిపల్ కోఆప్షన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నల్లగొండలోని శ్రీనగర్‌కాలనీలో 19వ వార్డు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బుధవారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. ప్రథమ స్థానం పొందిన సూర శ్రవణ్‌కుమార్ టీమ్‌కు రూ.రూ.10,016, షీల్డు, ద్వితీయ స్థానం పొందిన అనంతుల రవికుమార్ టీమ్‌కు రూ.6,016 షీల్డు, 3వ స్థానం సాధించిన చిట్టిపాక రఘురామరాజు టీమ్‌కు షీల్డు అందించారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన మరో 30 మంది క్రీడాకారులకు మెడల్స్ అందించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు నారగోని వెంకన్న, సూర శ్రవణ్, చిట్టిపాక సీతారామరాజు, బండా వెంకట్‌రెడ్డి, దుర్గాసాయి, శకినాల అజయ్‌కుమార్, నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు ముశం దశరథ, నిమ్మనగోటి శ్రీను, వై.వెంకన్న, యాదయ్య, కొండూరు గిరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

నకిరేకల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరధారుడ్యానికి దోహదపడడంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తామని కాంగ్రెస్ నేత దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాపోటీల నిర్వహణకు తనవంతు చేయూతనందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు పోలగాని శేఖర్, వెంకటేష్, రాములు, వెంకన్న, ఉపేందర్, శ్రీకాంత్, అనిల్, యాదగిరి పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

శాలిగౌరారం: సంక్రాంతి పండుగ సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక నేతాజీ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, క్యారమ్స్ పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. వాలీబాల్ పోటీల్లో మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. గెలుపొందిన జట్టుకు బహుమతి దాత బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కల్లూరి నాగరాజు ప్రకటించిన రూ.10116, షీల్డ్‌ను అతడి కుమారుడు మణికంఠ అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జమ్ము రమేష్, కాంగ్రెస్ నాయకుడు వడ్లకొండ పరమేశ్, బీఆర్ఎస్ నాయకుడు కల్లూరి లింగయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, నేతాజీ యూత్ క్లబ్ ప్రతినిధులు బండారు మహేశ్, నిమ్మల శంకర్, చిత్తలూరి రవి, కర్నాటి శంకర్, ధనుంజయ్య తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం : చిత్తలూరు జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

క్రీడాకారులకు టీషర్టులు అందజేత

సంక్రాంతి పండుగ సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్థానిక నేతాజీ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్, క్యారమ్స్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మంగళవారం తిరుమలరాయునిగూడెంకు చెందిన తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలిదాసు నరేశ్ టీషర్టులు అందజేశారు. కార్యక్రమంలో శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేశ్, సాయి, గోపి, భరత్, సత్యసాయి, నితిన్, ఉదయ్, నజీర్, బబ్లూ, వివేక్ పాల్గొన్నారు.

మర్రిగూడ : క్రీడలు యువతలో మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని నాంపల్లి సీఐ నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మర్రిగూడ మండలంలోని మేటిచందాపురం గ్రామ పరిధి ఇందుర్తి గ్రామంలో మండల స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేసి మట్లాడారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్, కుంభం సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఊరుపక్క నగేష్, అశోక్‌గౌడ్, గణేశ్‌గౌడ్, యాదగిరిగౌడ్, అనంతల వెంకటేష్‌గౌడ్, గిరి యాదయ్య, అబ్బయ్య, గుల్లి నరసింహ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ: విజేతలకు బహుమతి అందజేస్తున్న కొండూరు సత్యనారాయణ

క్రీడలు యువతలో ఆత్మస్థైర్యం నింపుతాయి

క్రీడలు యువతలో ఆత్మస్థైర్యంతోపాటు మానసిక, శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాయ్య అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మర్రిగూడ మండలంలోని మేటిచందాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందుర్తి గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహమ్మద్ యాసిన్, అయితగోని అశోక్, నరసింహ, గణేశ్, అయితగోని యాదగిరిగౌడ్, అనంతుల వెంకటేష్‌గౌడ్, మౌలాలి, పగిళ్ల లింగయ్య, శ్రీమాన్‌కుమార్, శ్రీశైలం, లవంగి సాయి, చిన్న, ఊరిపక్క రాజు తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ : విజేతలకు బహుమతి అందజేస్తున్న ఏర్పుల యాదయ్య



శాలిగౌరారం: టీషర్టులు అందజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



నకిరేకల్ : కబడ్డీ ఆడుతున్న కాంగ్రెస్ నేత దైద రవీందర్